క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో చేరిన మాజీ సర్పంచ్



చారకొండ: మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్ గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని కేటీఆర్ నివాసంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

విద్యార్థినికి సన్మానం

వెల్దండ: మండలంలోని కల్యాణవాగుతండాకు చెందిన బాణావత్ లావణ్య ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విద్యార్థినిని శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా విద్యార్థిని తల్లిదండ్రులను అభినందించారు. కార్యక్రమంలో ఎల్‌పీహెచ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్‌నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, రమేష్‌ముదిరాజ్, అశోక్‌రెడ్డి, జంగయ్య తదితరులు ఉన్నారు.

దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి

మన్ననూర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆ సంఘం హక్కుల జాతీయ వేదిక ఇండియా ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. త్వరలో జరుగనున్న మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు కేటాయించి అమలు చేయాలని పేర్కొన్నారు.

మాజీ మంత్రి సతీమణి శ్వేతకు నివాళి

తిమ్మాజీపేట: మండలంలోని ఆవంచలో మాజీ మంత్రి డాక్టర్ ఆవంచ లక్ష్మారెడ్డి సతీమణి శ్వేత జయంతి నిర్వహించారు. శుక్రవారం ఆమె విగ్రహానికి లక్ష్మారెడ్డితో పాటు కుటుంబసభ్యులు, గ్రామస్తులు పూలమాల వేసి నివాళులర్పించారు. స్వరణ్‌రెడ్డి, స్ఫూర్తి, నాయకులు, కార్యకర్తల ఉన్నారు.

పీపీకి సన్మానం

కల్వకుర్తి రూరల్: పట్టణానికి చెందిన న్యాయవాది వెంకటరమణ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియామకమయ్యారు. శుక్రవారం ముదిరాజ్ సేవకుల సంఘం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించారు. న్యాయవాదిగా, నోటరీగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. మూడు సంవత్సరాల పాటు పీపీగా ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. నాయకులు రాజు, రామకృష్ణ, సుధాకర్, విజయభాస్కర్, శ్రీను, సురేష్, శివప్రసాద్, రమేష్, సాయి, రంగా, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గొర్రెలు మృతి

తిమ్మాజీపేట: మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో విద్యుదాఘాతానికి గురై ఎనిమిది గొర్రెలు, ఒక మేక మృత్యువాత పడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దన్నే రాములు సంబంధించిన జీవాలు ట్రాన్స్‌ఫార్మర్ తగిలి విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతిచెందాయి. మృతిచెందిన జీవాల విలువ రూ.లక్ష వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఇద్దరు విద్యార్థినులు

పాన్‌గల్: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పాన్‌గల్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఎంపికైనట్లు పాఠశాల జీహెచ్‌ఎం విజయలక్ష్మి, పీడీ శ్యామల శుక్రవారం తెలిపారు. పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థినులు సాయిపూజ, శృతి జూనియర్ విభాగంలో ఎంపికయ్యారని వారు పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ జరగనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని వారు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయికి విద్యార్థినులు ఎంపికపై పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

అవార్డు అందజేత

తెలకపల్లి: మండలంలోని వట్టిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బరిగెల జైపాల్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. హైదరాబాద్‌లోని బిర్లా ఆడిటోరియంలో గురువారం శారద ఎడ్యుకేషనల్ సొసైటీ వారు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం చేతుల మీదుగా అవార్డు అందుకున్నాడు. పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు ఉపాధ్యాయుని అభినందించారు

కేటీఆర్ సభకు తరలిరండి

లింగాల: అచ్చంపేటలో ఈ నెల 28న నిర్వహించే బీఆర్‌ఎస్ బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని మాజీ జెడ్పీటీసీ మాకం తిర్పతయ్య కోరారు. శుక్రవారం మండలంలోని అప్పాయపల్లిలో బీఆర్‌ఎస్ ముఖ్యులతో సమావేశం నిర్వహించారు. సభకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారని పేర్కొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు



కోడేరులో మహాలక్ష్మి రూపంలో..



ఉమామహేశ్వరంలో..



నాగర్‌కర్నూల్ కన్యకాపరమేశ్వరి ఆలయంలో



కొల్లాపూర్‌లో..



ఉప్పునుంతల కేదారేశ్వరాలయంలో

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఐదోరోజు దుర్గామాతను వివిధ రూపాల్లో అలంకరించారు. మండపాలు, ఆలయాల్లో కొలువుదీరిన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంతో పాటు కొల్లాపూర్, కల్వకుర్తి,, కోడేరు, ఉప్పునుంతల కేదారేశ్వరాలయం, లింగాల, మన్ననూరు, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి, వెల్దండలో ధనలక్ష్మిగా అలంకరించారు. శ్రీశైల ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వర క్షేత్రంలో అమ్మవారు శుక్రవారం స్కంధమాతదేవీగా దర్శనమిచ్చారు. అచ్చంపేట పట్టణంలోని భ్రమరాంబ దేవాలయంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ, అనురాధ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కొల్లాపూర్ వరిదేల శమీవృక్షం వద్ద దుర్గాదేవిని రూ.50 లక్షలు, అంబేద్కర్ కాలనీలో రూ5 లక్షల నగదుతో అలంకరించారు.





కల్వకుర్తిలో ధనలక్ష్మి అలంకరణలో వాసవిమాత , కొల్లాపూర్‌లోని అంబేద్కర్ కాలనీలో



పెద్దకొత్తపల్లిలో..



వెల్దండలో



అచ్చంపేటలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు



మన్ననూర్‌లో



పెంట్లవెల్లిలో..



లింగాలలో ..



కల్వకుర్తిలో..

నేరాల నియంత్రణకు చర్యలు: డీఎస్పీ



పెద్దకొత్తపల్లి: నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటునట్లు డీఎస్పీ బుర్రి శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను డీఎస్పీ సందర్శించి రికార్డులను, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మెలగాలని దురుసుగా ప్రవర్తించొద్దని సిబ్బందికి సూచించారు. శాంతిభద్రతలకు ఎవరైన విఘాతం కలిగిస్తూ కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఆయన వెంట కొల్లాపూర్ సీఐ మహేష్, ఎస్‌ఐలు హృషికేసు, సతీష్, రామన్‌గౌడు, జగదీశ్, ఏఎస్‌ఐలు ఖలీల్, బాల్‌నారాయణ, హెచ్‌సీ రాంచంద్రయ్య ఉన్నారు.

వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం



నాగర్‌కర్నూల్ క్రైం: పేదల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు అభినందనీయమని సినీ హీరో గౌతమ్ కృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలో తుల్జా భవానీ వారియర్స్, మణికంఠ గ్యాస్ట్రో ఆస్పత్రి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు సేవదృక్పథం అలవర్చుకోవాలన్నారు. 200 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి చైర్మన్ మనోజ్, డాక్టర్ జగదీష్ మణికంఠ, కమిటీ అధ్యక్షుడు హౌదేకారి నవీన్, కార్యదర్శి సతీష్, సహాయ కార్యదర్శులు రాఘవ, నవీన్ పాల్గొన్నారు.

విద్యార్థుల నడవడికపై దృష్టి సారించాలి

బిజినేపల్లి/పెద్దకొత్తపల్లి/తిమ్మాజిపేట/కొల్లాపూర్: విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని పాలెం వేంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.స్వామి అన్నారు. శుక్రవారం పాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు, వారి తల్లితండ్రులతో కలిపి సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం బతుకమ్మ ఆడారు. స్కాలర్‌షిపులు, ఇతర యూడైస్, ఆపార్ పథకాల వల్ల విద్యార్థులకు కొనసాగే లాభాల గురించి వివరించారు. అదేవిధంగా కొల్లాపూర్ ఆర్ఐడీ బాలికల జూనియర్ కళాశాలలో, పెద్దకొత్తపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, తిమ్మాజీపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ సుధీర్‌కుమార్, నర్సింహులు, అనసూయలు మాట్లాడారు. ప్రతిరోజు పిల్లలను కళాశాలకు పంపించాలని సూచించారు. కళాశాల అధ్యాపకులు మదన్మోహన్‌రెడ్డి, వెంకటయ్య, పద్మజ, విష్ణు, జానయ్య, ప్రవీణ్, మోయినుద్దీన్, వెంకన్న, వెంకటయ్య, జయలక్ష్మి, శోభారాణి, తులసీ, శంషాద్, విజయలక్ష్మి, విజయలక్ష్మి, శ్రీనివాసరావు, జంగయ్య, కిరణ్, ప్రియదర్శిని, నరేష్ పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్‌లో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సుధీర్‌కుమార్

మహిళల ఆరోగ్యమే సమాజ ఆరోగ్యం

తెలకపల్లి: మహిళలు ఆరోగ్యంగా ఉంటే సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందని డాక్టర్ సంధ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్తి నారీ స్వస్తక్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. నిర్వహించారు. 50 మందికి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందుల అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ నకుల్ వర్మ, వైద్య సిబ్బంది వీరుపాల్, అలివేల, పుష్ప, శ్రీదేవి, శ్రవణ్ కుమార్, రవీందర్‌రావు, సందీప్ రెడ్డి, రాజు, వెంకటయ్య, పాల్గొన్నారు.



పరీక్షలు చేస్తున్న వైద్యుడు

చాకలి ఐలమ్మకు ఘన నివాళి



కొల్లాపూర్‌లో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న రజకసంఘం నాయకులు



ఉప్పునుంతలలో ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు ఐలమ్మ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

- అచ్చంపేట బస్టాండు సమీపంలోని ఐలమ్మ విగ్రహానికి పలు సంఘాల నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.
- కొల్లాపూర్ పట్టణంలోని పబ్లిక్ పార్కులో గల ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ పీజీ కళాశాలలో ఐలమ్మ చిత్రపటానికి ప్రిన్సిపాల్ మార్క్‌పోలోనియస్ తోపాటు అధ్యాపకులు పూలమాలలు వేశారు.
- వెల్దండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు నిర్వహించారు. సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ కీలకపాత్ర పోషించారన్నారు. భూమికోసం భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం అనేక ఉద్యమాలు చేశారని గుర్తిచేశారు. నాయకులు రవి, బాలస్వామి, ఎండీ రషీద్, పుల్లయ్య, తిరుపతిరెడ్డి, రాఘవేందర్, శ్రీనివాసులు, రామకృష్ణ, మల్లేష్, సత్యం, మస్తాన్, బిక్షపతి, భరత్‌గౌడు,జంగయ్య, రాజు, శ్రీను ,కృష్ణయ్య తదితరులు ఉన్నారు.
- కల్వకుర్తి మండలంలోని మార్చాలలో ఐలమ్మ చిత్రపటానికి పంచాయతీ కార్యదర్శి రమేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. తిరుపతి, ఆంజనేయులు, శ్రీనివాసులు, స్కైలాబ్, అంజనేయులు, అంజి, యాదగిరి, పవన్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.
- చారకొండ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్‌రాం గౌడ్, సీపీఐ నాయకులు శ్రీనివాసులు, అశోక్, మాజీ సర్పంచ్ జంగయ్య రజక సంఘం నాయకులు పగడాల యాదయ్య, పాపయ్య, శంకరయ్య, లెనిన్, జగదీష్ గ్రామస్తులు పాల్గొన్నారు.
- ఉప్పునుంతల మండల కేంద్రంలో ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. నాయకులు కృష్ణయ్య, విజయ్, సాయిబాబు, జంగయ్య, తిర్పతయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.
- బిజినేపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా, తిమ్మాజిపేట మండల కేంద్రంతో పాటు పోతిరెడ్డిపల్లిలో ఐలమ్మకు నివాళులర్పించారు. మంగి విజయ్, మహేశ్వర్‌రెడ్డి, సీర్లం బాలస్వామి, రాజేందర్‌గౌడు, రఘుబాబు, నరేందర్‌గౌడు, గఫూర్‌ఖాన్, సుగ్రీవులు, బాలస్వామి, రమేష్, భాస్కర్, శాంతయ్య, రవి, శంకర్, బాలస్వామి పాల్గొన్నారు.

పశు వైద్యశాలలో సిబ్బంది కొరత

- సకాలంలో అందని వైద్యం
- పట్టించుకోని అధికారులు



వెల్దండ పశువైద్య కార్యాలయం

వెల్దండ: మండల కేంద్రంలో పశువైద్య కేంద్రంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. దీంతో మూగజీవాలకు సకాలంలో వైద్యం అందక పాడిరైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రిలో సిబ్బంది కొరత ఉండడంతో ఉన్న సిబ్బందిపై పనిభారం తప్పడం లేదు. మండలంలో అధిక సంఖ్యలో పాడిపరిశ్రమపై ఆధారపడి రైతులు జీవిస్తున్నారు. వ్యవసాయంతో పాటు రైతులు పాడిపరిశ్రమంపై దృష్టిపెట్టి పాడి ఆవులు, గేదెలు పోషణ ఎక్కువగా సాగిస్తున్నారు. జిల్లా అధికారులు మండలానికి పూర్తి స్థాయిలో సిబ్బంది నియమించిన వారు డిప్యూటేషన్‌పై ఇతర ప్రాంతాలకు వెళ్లడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు.

మండలంలో మూడు ఉపకేంద్రాలు

రైతులు పాడిపరిశ్రమం ఆధారపడి ఉండడంతో జిల్లా అధికారులు వెల్దండతో మరో ఉపకేంద్రాలను ఏర్పాటు చేశారు. వాటిలో సిబ్బందిని నియమించి మూగజీవాలకు వైద్యం అందిస్తున్నారు. కానీ సిబ్బంది ఇతర ప్రాంతాలకు బదిలీలు, డిప్యూటేషన్‌పై వెళ్లారు. మండలంలోని రాచూర్, కొట్ర, బైరాపూర్ లో ఉపకేంద్రాలుగా ఉన్నాయి. వెల్దండలో డాక్టర్‌తో పాటు లైవ్‌స్టాక్ అసిస్టెంట్, అంటిడర్‌ను నియమించారు. 2018నుంచి (ఎల్‌ఎస్‌ఏ)లైవ్‌స్టాక్ అసిస్టెంట్ శ్రావణి డిప్యూటేషన్‌పై నాగర్‌కర్నూల్ వెళ్లారు. దీంతో ఇక్కడ కేవలం డాక్టర్ శ్యాంసుందర్, అటెండర్ ఫణీందర్ మాత్రమే ఉన్నారు. అదే విధంగా కొట్ర ఉపకేంద్రంలోని ఎల్‌ఎస్‌ఏ టి. వెంకన్న నల్గొండకు డిప్యూటేషన్‌పై వెళ్లారు. దీంతో అంటిడర్ శ్రీనువాసులు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. బైరాపూర్ ఉపకేంద్రంలోని ఎండీ రియాజొద్దీన్ డిప్యూటేషన్‌పై నల్గొండ వెళ్లారు. దీంతో వెటర్నీ అసిస్టెంట్ నర్సింహ్మ మాత్రమే ఉన్నారు. అటెండర్ పోస్టు ఖాళీగా ఉంది. రాచూర్‌లో వెటర్నీఅసిస్టెంట్, అటెండర్ ఇద్దరు ఉన్నారు. డిప్యూటేషన్‌పై వెళ్లిన సిబ్బందికి వేతనం మాత్రం వెల్దండ నుంచి వచ్చిన వారు విధులు ఇతర ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు.

సిబ్బందిపై పనిభారం

వెల్దండలో మొత్తం పశువులు 18,312, గేదెలు 4372 ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు. వాటికి వైద్యం అందించాలి. ఆయా గ్రామాల్లో పశు వైద్య శిబిరాలను నిర్వహించినప్పుడు సిబ్బది కొరత ఏర్పడుతోంది. దీంతో ఉన్న సిబ్బందిపై పనిభారం తప్పడం లేదు. కొట్ర, బైరాపూర్ రైతులు అత్యవసరం వస్తే వెల్దండకు మూగజీవాలను తీసుకొని వెళ్లాల్సిందే. ఇతర ఉపకేంద్రాల నుంచి సిబ్బంది తీసుకువచ్చి మూగజీవాలకు వైద్య సేవలను అందించాలి. జిల్లా కేంద్రాల్లో సమావేశాలు, ఇతర మీటింగ్‌లు ఉంటే సిబ్బంది వెళ్తే పాడిరైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఉన్నత అధికారులు స్పందించి డిప్యూటేషన్‌పై వెళ్లిన వారిని వెల్దండ మండలానిక నియమించి పాడిరైతులకు సిబ్బంది కొరతలేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

అందుబాటులో సిబ్బందిని ఉంచాలి



బైర్‌పూర్ పశు వైద్య ఉపకేంద్రంలో సిబ్బందిని అందుబాటులో ఉంచాలి. మూగజీవాలకు వ్యాధులు సోకినప్పుడు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండకపోవడంతో దాదాపుగా 12 కిలోమీటర్ల దూరంలో వెల్దండకు మూగజీవాలను తరలిస్తున్నాం. బైర్‌పూర్‌లోనే పూర్తి స్థాయిలో మందులు అందుబాటులో ఉంచాలి.

– వస్యనాయక్, రైతు, ఉబ్బలగట్టుతండా

ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం



పశువైద్య కేంద్రంలో సిబ్బంది అందుబాటులో ఉండి మూగజీవాలకు వైద్యం అందిస్తున్నాం. కొంతమంది డిప్యూటేషన్‌పై వెళ్లిన విషయం వాస్తవమే. కొట్రలో అడెండర్, బైరాపూర్‌లో ఎల్‌ఎస్‌ఏతో ఒక్కొక్కరితోనే వైద్య సేవలను అందిస్తున్నాం. వెల్దండలో వెటర్నీ అసిస్టెంట్ పోస్టు ఉంటే రైతులు కొంత వరకు సమస్య తీరిపోతుంది. మందుల కొరత లేదు. పాడిరైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం.

– శ్యాంసుందర్, డాక్టర్ వెల్దండ

ఎడతెరిపిలేని వాన



బల్మూర్ గోదల్ శివారులో మునిగిన పత్తి పంట

కొల్లాపూర్/పెంట్లవెల్లి/పెద్దకొత్తపల్లి/లింగాల/బల్మూర్: జిల్లాలోని పలు మండలాల్లో శుక్రవారం ఎడతెరిపిలేని వాన కురిసింది. దీంతో చెరువులు నిండి అలుగులు పారాయి. రోడ్లు జలమయం అయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. కొల్లాపూర్‌లో ఉదయం 9 గంటల వరకే 35 మి.మీ వర్షపాతం నమోదైంది. రోజంతా వర్షం కురవడంతో రోడ్లు నిర్మానుష్యంగా కనిపించాయి.

- పెంట్లవెల్లి మండల వ్యాప్తంగా వాన దంచికొట్టింది. కాలనీలలో వరద ఉధృతంగా ప్రవహించడంతో ప్రజలు ఇంటికే పరిమితం అయ్యారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్‌ఐ రామన్‌గౌడ్ సూచించాడు.
- పెద్దకొత్తపల్లి మండలంలో తెల్లవారుజాము నుంచే భారీ వర్షం కురిసింది. చెరువు, కుంటలు అలుగు పారాయి.
- లింగాలలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వానలకు మండలంలోని పలు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మండలంలోని జీల్గుపల్లి, చెన్నంపల్లి, పద్మన్నపల్లి మార్గాలలో ఉన్న వాగుల దగ్గర పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. పాత ఇళ్లలో ఉన్న వారు మరో ప్రాంతానికి వెళ్లాలని ఎస్‌ఐ వెంకటేశ్వర్‌గౌడు కోరారు.
- బల్మూర్ మండలం కొత్తపల్లిలో సాయిల్ సంబంధించిన మట్టి మిద్దె కూలింది. బల్మూర్, గోదల్, రామాజిపల్లి, వీరంరాజుపల్లి, మైలారం, కొండనాగుల, అనంతవరం, తదితర గ్రామాల్లో చేతికొచ్చిన పత్తి పంటలు నీట మునిగాయి. రహదారులపై నుంచి వరద ప్రవహించడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచాయి.



పెద్దకొత్తపల్లిలో అలుగు పారుతున్న గోపినేని చెరువు



లింగాల మండలం జీల్గుపల్లి వాగు వద్ద పోలీసుల బందోబస్తు